విద్యుత్ మోటర్లు చోరీ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : మూడు విద్యుత్ మోటర్లు చోరీకి గురైన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతారానికి చెందిన రైతు ఎండీ గౌస్ రెండు మోటర్లు, ఈదులపూసపల్లికి చెందిన గట్ల వెంకన్న వ్యవసాయ బావి వద్ద ఒక మోటర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రాంపురంలో రెండిళ్లలో..

చిన్నగూడూరు(మరిపెడ): మండలంలోని రాంపురంలో సోమవారం రాత్రి రెండిళ్లలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన వీరగాని ఉపేందర్, బాలాజీ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుపతికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి ఇంట్లో విలువైన వస్తువులను అపహరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సైలు సంతోష్, సతీష్ ఘటనా స్థలానికి చేరుకుని చోరీపై ఆరా తీశారు. ఉపేందర్ ఇంట్లో రూ.5వేల నగదు, అరతులం బంగారం, 20తులాల వెండి, బాలాజీ ఇంట్లో 8తులాల వెండిని దొంగలు అపహరించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కల్లంలో ధాన్యం..

మహబూబాబాద్ రూరల్: కల్లంలో పోసిన ధాన్యం చోరీకి గురైన ఘటన మండలంలో జరిగింది. ఈదులపూసపల్లికి చెందిన రైతు పత్తిరి భరత్ తన భూమిలో పండిన ధాన్యాన్ని మూడు రోజుల క్రితం కొనుగోలు కేంద్రంలో పోసినట్లు పేర్కొన్నారు. రోజూ కాపలా ఉంటున్నారు. సోమవారం రాత్రి భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లాడు. సుమారు 15క్వింటాళ్ల ధాన్యా న్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పేర్కొన్నాడు. రైతులను ఆరా తీసి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that Notice is given behalf of my client Vemula Kommal Reddy, S/o. Narayan Reddy that the property more particularly described in the schedule hereunder and situated in Sy.No.262/36 admeasuring Ac.0.16.gts. Notice is hereby given to the public at large that the building residing in Sy.No.262/36 admeasuring Ac.0.16.gts having house bearing number No.5-3-117 and under the guise of the Document No.5969 of 2021 This is encroached property and the subject house is also a illegal construction and there is also a shutter constructed in the very same Sy.No.262/36 which is also a illegal construction. Same is being disputed in W.P.17856 OF 2023 in HIGH COURT FOR THE STATE OF TELANGANA to remove the illegal constructions. And the parties in the above case are: Vemula Kommal Reddy S/o. Narayan Reddy. Vs Vemula Srinivas Reddy, S/o. Vemula Sathi Reddy. & Banoth Neelima, W/o. Shanker.

SCHEDULE PROPERTY

Sy.No.262/36 admeasuring Ac.0.16.gts having house bearing number No.5-3-117 and under the guise of the Document No.5969 of 2021 situated at Kesamudram Village, Kesamudram Mandal, Mahabubabad District. A shutter is also constructed in the very same property which is also a illegal construction. Boundaries: NORTH: 100R&B ROAD, SOUTH: 100R&B ROAD, EAST: HOUSE OF GUGLOTHU MEGYA, WEST: BAZARU SHOWROOM.

Sd/- **RACHNA REDDY & ASSOCIATES**
3-4-114/14, Lane No.6, Saichitra Nagar, Ramanthapur, Hyderabad-500013.

జిల్లాలో కురిసిన అకాల వర్షం

- కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లోనే ధాన్యం
- మిల్లులకు తరలించడంలో ఆలస్యం
- ఆందోళన చెందుతున్న రైతులు
- సరిపడ టార్పాలిన్లు లేక ఇబ్బందులు

బయ్యారం: కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం బస్తాలు

డోర్నకల్/ బయ్యారం/ చిన్నగూడూరు/ కేసముద్రం, డిసెంబర్ 24: అకాల వర్షంతో రైతుల పరిస్థితి ఆగమవుతోంది. తుపాను ప్రభావంతో మధ్యాహ్నం ఆకాశంలో మబ్బులు వచ్చి సాయంత్రం చిరు జల్లులు కురిశాయి. రైతులు అప్రమత్తమై కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంపై టార్పాలిన్లు, కవర్లు కప్పుకున్నారు. డోర్నకల్ మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో రైతులు టార్పాలిన్లు కప్పుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించాలని రైతులు కోరుతున్నారు. బయ్యారం మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని ఆరబోసుకోగా, టార్పాలిన్లు కప్పి కాపాడుకున్నారు. సరిపడ టార్పాలిన్లు లేక రైతులే సొంతవి తెచ్చుకొని కప్పుకున్నారు. కాంటాలు అయినప్పటికీ ఆర్వోలు మంజూరు కాక సుమారు 40వేల బస్తాలు మిల్లులకు తరలించలేదు. చిన్నగూడూరు మండల పరిధిలో కల్లాల్లో ఆరబోసుకున్న ధాన్యం తడవకుండా రైతులు పట్టాలు కప్పి జాగ్రత్త పడుతున్నారు. వర్షంతో ధాన్యం తడిసి నష్టపోతామేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే మిల్లులకు తరలించాలని కోరుతున్నారు. కేసముద్రం మండల పరిధి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంపై రైతులు టార్పలిన్లు కప్పుకున్నారు. సరిపడ సంఖ్యలో అందుబాటులో ఉంచకపోవడంతో కొందరు రైతులు ఇబ్బందులు పడ్డారు. ధాన్యాన్ని కాంటా వేసిన ప్పటికీ బస్తాలను కేటాయించిన మిల్లులకు తరలించేందుకు లారీలు రాలేదు. భారీ వర్షం కురిస్తే ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

బయ్యారం: ధాన్యం బస్తాలపై కప్పిన టార్పాలిన్లు

డోర్నకల్: బంజరలో ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు

సర్వేలో పక్కా సమాచారాన్ని సేకరించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో క్షేత్ర స్థాయిలో పక్కా సమాచారం సేకరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎంపీవోలతో కలిసి ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ సర్వేలో మొబైల్ యాప్‌లో అడిగిన అన్ని కాలమ్స్ కరెక్ట్‌గా నమోదు చేయాలన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం సూచించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాగ్రత్తగా తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌసింగ్ డీఈ రాజయ్య, సూపర్ వైజర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తొర్రూరు, డిసెంబర్ 24: నిరుపేదల ఆరోగ్య సంరక్షణే లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పెద్దవంగర, తొర్రూరు మండలాలకు చెందిన 46 మందికి రూ.15.13లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేదల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఆసుపత్రిలలో కార్పొరేట్ స్థాయిల్లో వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులపై అవగాహన కల్పించాలని సూచించారు.

యువతకు ఆదర్శం.. పెన్షనర్ల జీవితం

తొర్రూరు లయన్స్ భవనంలో పెన్షనర్స్ డే నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్ల జీవితం యువతకు ఆదర్శమన్నారు. కుటుంబ విలువలు పెన్షనర్లను గౌరవించడం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత అన్నారు. ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, హామ్యానాయక్, సోమశేఖర్, సంతోష్, రవీందర్‌రెడ్డి, సురేష్, మురళి, గోపాల్‌నాయక్, కుమార్, వేణు పాల్గొన్నారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న డీఈఓ రవీందర్‌రెడ్డి

కురవి/ చిన్నగూడూరు, డిసెంబర్ 24: పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. కురవి మండలం నేరడ కేజీబీవీని మంగళవారం డీఈవో సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు దాతలు ఎంఈవో బాలాజీ, తోడేటి వెంకన్న సాయంతో అందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. డీఈఓ మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు పలు సూచనలు చేశారు. ఏసీజీఈ మండల శ్రీరాములు పాల్గొన్నారు. చిన్నగూడూరు మండల కేంద్రలోని కేజీబీవీని డీఈఓ సందర్శించారు. దాతలు సేకరించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థినులకు అందించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గరవుతున్నందున విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. రోజూ ఒక్కో సబ్జెక్ట్‌లో పరీక్షలు నిర్వహిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు గ్రూప్ డిస్కస్ చేస్తూ సబ్జెక్ట్‌పై పట్టు సాధించాలన్నారు. ఏసీజీఈ మండల శ్రీరాములు పాల్గొన్నారు.

యేసుక్రీస్తు బోధనలు పాటించాలి

ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

ఇనుగుర్తి/ నెల్లికుదురు/ గూడూరు/ కేసముద్రం/ మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24: యేసుక్రీస్తు బోధనలను పాటించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. సమాజంలో చెడును నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. మండల పాస్టర్ సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సొల్లేటి వీరాచారి, ఉపేందర్, ఇజ్రాయిల్ పాల్గొన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని సెయింట్ ఫీటర్స్, ఇంటీరియర్ బాప్టిస్టు ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ పాల్గొని కేక్ కట్ చేశారు. తహసీల్దార్ కె.రాజు, ఎంపీడీవో బాలరాజు, మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మోజెస్‌పాల్, ప్రధానకార్యదర్శి జి.అబ్రహం, కోశాధికారి విజయ్ పాల్, సీనియర్ పాస్టర్లు ఆర్ రాజేంద్రకుమార్, జేవీ రత్నం, పాస్టర్లు జోసప్‌రెడ్డి, సత్యం, ఏలియా రాజు పాల్గొన్నారు. గూడూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. తహసీల్దార్ శ్వేత, ఫాస్టర్లు, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మధుపెద్ది రమేశ్ చందర్ రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, చిట్టి వెంకన్న, మధు పాల్గొన్నారు. కేసముద్రం మండల పరిషత్ కార్యాలయం, కేసముద్రం స్త్రీశక్తి భవనంల్లో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్లు అల్లం నాగేశ్వర్‌రరావు, అంబటి మహేందర్‌రెడ్డి, ఫాస్టర్స్ పిల్లి కుమారస్వామి, పేతురు, ప్రభుజీవన్, జోసెఫ్ లాల్‌సింగ్ ఉన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ షరోన్ చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనకు హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మొక్క అంద చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, హర్షిత్, హర్షిక, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘన

కేసముద్రంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో స్టేజీపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అధికారులు ప్రొటోకాల్ ఉల్లంఘించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం క్రైస్తవులకు ప్రేమవిందు కార్యక్రమం మంగళవారం మహిళా స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించారు. స్టేజీపై ఫ్లెక్సీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేశారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు స్టేజీపై కూర్చున్నారు. ఇది సోషల్ మీడియాలో చర్చనీయంగా మారింది.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్, చిత్రంలోని ఫ్లెక్సీపై భరత్‌చందర్‌రెడ్డి ఫొటో

స్వల్పంగా పెరిగిన పత్తి ధర

కేసముద్రం, డిసెంబర్ 24: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం క్వింటాల్ పత్తి ధర స్వల్పంగా పెరిగింది. ఈ ఏడాది సుమారు 40వేల ఎకరాల్లో పత్తి సాగవగా ఆశించిన మేర దిగుబడి రాలేదు. వాతావరణం అనుకూలించకపోవడం, అధిక వర్షాల వల్ల పూత, కాత రాలిపోయింది. దీంతో రైతులు ముందస్తుగానే పత్తి తొలగించి మొక్కజొన్న సాగుచేశారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభమైన నాటి నుంచి క్వింటాల్ పత్తి ధర రూ.7వేల కంటే తక్కువ పలికింది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.7,521 ఉండటంతో రైతులు పత్తిని ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐకి విక్రయించారు. పత్తి దిగుబడులు తగ్గిన కారణంగా ధర స్వల్పంగా పెరిగింది. మంగళవారం మార్కెట్‌కు 220 బస్తాల పత్తి విక్రయానికి రాగా క్వింటాల్‌కు రూ.7161 పలికింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈనెల 25, 26 తేదీల్లో మార్కెట్‌కు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న విక్రయాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

సైబర్ మోసం.. రూ.4లక్షలు మాయం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : బ్యాంకు ఖాతా నుంచి సైబర్ మోసగాడు రూ.4లక్షలు మాయం చేసిన ఘటన మంగళవారం జరిగింది. టౌన్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ యువకుడికి ఈనెల 15న గోల్డ్ బెట్టింగ్ అనే కంపెనీ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. రూ.8వేలు పెట్టుబడి పెడితే రూ.10వేలు వస్తాయని యువకుడితో చెప్పాడు. దీంతో తన ఖాతా నుంచి రూ.8వేలు పంపగా రూ.10వేలు వచ్చాయని, మళ్లీ రూ.25వేలు పెడితే రూ.50వేలు వస్తాయని, ఇలా నమ్మబలికి అతడి ఖాతాలో ఉన్న రూ.4లక్షలను సైబర్ మోసగాళ్లు మాయం చేసినట్లు వివరించారు. ఆ యువకుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేతపై రైతుల నిరసన

నిరసన తెలుపుతున్న రైతులు

కేసముద్రం, డిసెంబర్ 24: కొందరు విద్యుత్ బిల్లులు చెల్లించలేదనే కారణంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై రైతులు మంగళవారం ట్రాన్స్‌ఫార్మర్ ఎదుట నిరసన చేశారు. రైతులు మాట్లాడుతూ చెల్లించని రైతుల నుంచి బిల్లులు వసూలు చేయాల్సి ఉండగా, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పంటలకు నీరు పారించలేకపోతున్నామని తెలిపారు. నాలుగు రోజులుగా మధ్యాహ్నం తర్వాత విద్యుత్ సరఫరా చేస్తుండటంతో తాము ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు తరాల వెంకన్న, ఆగె శ్రీను, దేవన్న, ఆదిలక్ష్మణ్, ఆగె వెంకన్న, బాలు, రమేశ్, భరత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

డ్యూటీ సర్టిఫికెట్లు అందించాలి

డోర్నకల్, డిసెంబర్ 24: సర్వేలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే డ్యూటీ సర్టిఫికెట్లు అందించాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావులకు వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ బడ్జెట్ విడుదలైనందున వెంటనే చెల్లించాలన్నారు. యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ రాములు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

ముస్తాబైన డోర్నకల్ సీఎస్ఐ చర్చి

డోర్నకల్, డిసెంబర్ 24: ఆసియా ఖండంలో రెండో అతిపెద్ద చర్చి డోర్నకల్ సీఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైనది. క్రీస్తు దేవాలయం సీఎస్ఐ చర్చిని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. బుధవారం తెల్లవాజాము నుంచి చర్చిలో పాటలు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతా యి. సీఎస్ఐ చర్చి బిషప్ కోడిరెక్కా పద్మారావు క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులకు ప్రత్యేక సందేశం, ప్రార్థనలు చేస్తారు. ఖమ్మం, మహబూబాబాద్ నుంచి తరలివస్తారు.

నర్సింహులపేటలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

నర్సింహులపేట/ చిన్నగూడూరు (మరిపెడ)/ దంతాలపల్లి, డిసెంబర్ 24: ప్రీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం చర్చిల్లో ఘనంగా జరిగింది. క్రిస్టయన్లకు ప్రేమ విందు ఏర్పాటు చేయగా, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ కేక్‌లు కట్ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నర్సింహులపేట, చిన్నగూడూరులో ఎమ్మెల్యేతోపాటు తొర్రూరు ఆర్డీవో గణేశ్, తహసీల్దార్లు నాగరాజు, మహబూబ్‌అలీ, పాస్టర్లు ప్రభుచరణ్, సతీశ్, రాజేశ్, వీరన్న, కృపాకరం, యేసుపాదం, సామెల్ ఉన్నారు. మరిపెడలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. క్రిష్టియన్ పెద్దలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించారు. జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ విజయ, ఎంపీ ఓ సోంలాల్ ఉన్నారు. దంతాలపల్లిలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ భట్టునాయక్, ఎంపీవో అప్సార్‌పాషా, ఆర్ఐ నజీ మొద్దీన్, పాస్టర్ డేవిడ్ పాల్గొన్నారు.

తొర్రూరు బస్టాండ్‌లో..

క్రిస్మస్ వేడుకల్లో డీఎం, సిబ్బంది

తొర్రూరు: బస్టాండ్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ పద్మావతిరెడ్డి ప్రయాణికులకు, చిన్నపిల్లలతో కలిసి కేక్ కట్ చేసి చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఎస్టీ రజిత, ఆర్టీసీ సిబ్బంది మల్లికార్జున్, కేవీ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

నాగేంద్రచారికి ఘన సన్మానం

సన్మానం పొందుతున్న అక్కెర నాగేంద్రచారి

నెల్లికుదురు, డిసెంబర్ 24: మండలంలోని రావిరాలకు చెందిన జానపద కళాకారుడు అక్కెర నాగేంద్రచారిని మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ జానపద కళకు జీవం పోసి పూర్వ వైభవం తీసుకొచ్చినందుకు జిల్లా తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సంగీత నాటక అకాడమి చైర్మన్ డాక్టర్ అలేఖ్య చేతులమీదుగా సన్మానించినట్లు తెలిపారు. సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

కురవి, డిసెంబర్ 24: ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. సోమవారం సాయంత్రం 3.30గంటలకు అయ్యగారి పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోత్ రాము తన విధి నిర్వహణలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన గజ్జి అఖిల్ తన ఇంటిముందు వున్న డ్రెయినేజీ పూడిక మట్టి తీయాలని పంచాయతీ కార్యదర్శితో గొడవ పెట్టుకొని, భౌతిక దాడిచేశాడని జీపీ కార్యదర్శి ఫిర్యాదు చేయగా అఖిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నర్సింహులపేట, డిసెంబర్ 24: పురుగులమందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై సురేశ్ తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని రేకులతండాకు చెందిన గుగులోత్ లచ్చు(55) మద్యానికి బానిసై అనారోగ్యం బారిన పడ్డాడు. వైద్యుల సలహా మేరకు మందులు వాడుతున్నాడు. తన ఆరోగ్యంగా బాగు కాదనం మనస్తాపం చెందేవాడు. ఈనెల 23న పురుగులమందు తాగి చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి భార్య మజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గడ్డివాము దగ్ధం

మంటలను ఆర్పుతున్న సిబ్బంది

ఇనుగుర్తి, డిసెంబర్ 24: మండలంలోని అయ్యగారి పల్లిలో రైతు మద్దికుంట్ల యాకయ్యకు చెందిన గడ్డివాము మంగళవారం నిప్పంటుకొని దగ్ధమైంది. ఆరు ఎకరాల పొలంలోని గడ్డిని ఇంటి ఆవరణలో వాము పేర్చగా గుర్తుతెలియని వ్యక్తి నిప్పు పెట్టడంతో దగ్ధమైనట్లు ఆరోపించాడు. దాని విలువ రూ.50వేలు ఉంటుందని పేర్కొన్నారు. ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పేశారు.

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : ఉరేసుకుని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన ఉబ్బపల్లి ఎల్లమ్మ, ఎల్లయ్య కుమారుడు గణేశ్‌కు కొత్తూరుజీ గ్రామానికి చెందిన దివ్యతో(21) ఐదు నెలల క్రితం వివాహమైంది. భర్త పట్టణంలో ఓ పెట్రోల్‌బంకులో పనిచేస్తున్నాడు. భర్త సెల్‌ఫోన్‌లో ఓ మహిళ ఫొటో చూసి అనుమానంతో భార్య అడగ్గా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు.

30న మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 30న సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేయనున్నట్లు ఆ పార్టీ వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సురేష్, రాంబాబు, మౌనిక, జాను, నాగార్జున్, ఉపేందర్ పాల్గొన్నారు.

టీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్‌శాస్త్రి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా రంగాపర్షుల సుధాకర్‌శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా నరసింహారావు, కోశాధికారిగా శ్యాంసుందర్‌శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం శివాలయంలో సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌శర్మ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నిక చేసినట్లు పేర్కొన్నారు. కేశవరావు, రాము, కిరణ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాచర్ల గౌరమ్మకు ఘన నివాళి

గౌరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : రజక సంఘం రాష్ట్ర నాయకుడు మాచర్ల ఉప్పలయ్య మాతృమూర్తి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం కురవి మండలం మొగిలిచర్లలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గున్నెపల్లిలో అవగాహన కల్పిస్తున్న కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్‌రావు

దంతాలపల్లి, డిసెంబర్ 24: ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చ